బుధవారం 22-5-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 342, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచేయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp: 9491114616

email: mundadugu111@gmail.com



## ఏసీపీ నివాసంలో బయటపడుతున్న నోట్ల కట్టలు

వివరాలు 2లో




## అవినీతికి పాల్పడిన సిబిఐ అధికారులు

వివరాలు 3లో



## ఐఐటీ చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్

వివరాలు 4లో

# కూటమికి భారీ ఎదురుదెబ్బే

### వారికి సామాన్యుల కష్టాలు తెలియవు ▪ దేశ ప్రజలంతా తన వారసులే ▪ బిహార్ ఎన్నికల ప్రచారంలో మోడీ

**ముందడుగు బిహార్ :**

దేశంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో విపక్షాల కూటమికి భారీ ఎదురుదెబ్బ తప్పదని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్‌లపై పరోక్షంగా విరుచుకుపడిన ఆయన.. సంపన్న కుటుంబాల్లో జన్మించిన వారికి సామాన్యుల కష్టాలు తెలియవన్నారు. తనకు వారసులు ఎవరూ లేరని, దేశ ప్రజలంతా తన వారసులేనన్నారు. బిహార్‌లోని తూర్పు చంపారన్, మహారాజ్ గంజ్‌లలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్న మోదీ.. విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ''అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు, తుక్డేతుక్డే గ్యాంగులకు ప్రాతినిధ్యం వహిస్తోన్న విపక్షాల కూటమి పాపాలతో దేశం ముందుకుసాగదు. సనాతన ధర్మాన్ని దూషించే వికృత మనస్తత్వం వారిది. రానున్న రెండు దశలు, ఆ తర్వాత తుది ఫలితాల్లో వారికి భంగపాటు తప్పదు. అణగారిన వర్గాల రిజర్వేషన్లను లాక్కొని.. ఓ వర్గం వారికి కేటాయించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. అంబేడ్కర్ లేకుంటే ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను నెహ్రూ కల్పించేవారు కాదు'' అని మోదీ పేర్కొన్నారు.




## అధికారంలోకి వచ్చేది మా కూటమినే

- విపక్ష కూటమి బలంగా పుంజుకొంది
- కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే వెల్లడి

**ముందడుగు జాతీయం:**

దేశంలో విపక్ష కూటమి బలంగా పుంజుకొందని, తమ కూటమినే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోందని కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, రాజ్యాంగానికి ముప్పు, ప్రజాస్వామ్యంపై దాడి వంటివే ప్రధాన అంశాలుగా ఎన్నికలు జరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఆయన ఓ ఆంగ్లపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలను వెల్లడించారు. 2019 ఎన్నికలతో పోలిస్తే మిగతా 2లో



## కేదార్‌నాథ్ ఆలయానికి పోటెత్తిన భక్తులు

### పది రోజుల్లోనే 2.81లక్షల మంది భక్తులు దర్శనం



**ముందడుగు ఉత్తరాఖండ్ :**

ఈ ఏడాది మే 10న కేదార్‌నాథ్ ఆలయం తలుపులు తెరుచుకుంది. అప్పటి నుంచి కేవలం పది రోజుల్లో 2.81లక్షల మంది భక్తులు బాబా కేదార్‌నాథ్‌ను దర్శించుకున్నారు. అయితే, కేదార్‌నాథ్‌కు ఏటా వస్తున్న భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. 2017లో 4.71లక్షల మంది తరలివచ్చారు. 2018లో 9లక్షల మంది, 2019లో పది లక్షల మందికిపైగా మిగతా 2లో

# కోర్టు ఉత్తర్వులు లేకపోయినా జైలు పాలు చేశారు

### దర్యాప్తు జరుగుతుంటే సొరెన్‌ను నిర్బంధించారు ▪ మోడీ ప్రభుత్వాన్ని నిలదీసిన కేజ్రీవాల్

**ముందడుగు జార్ఖండ్:**

తనకు వ్యతిరేకంగా ఏ కోర్టు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోయినా తనను జైలుపాలు చేశారని ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. రేపు మరొకరు ఎవరినైనా జైల్లో పెట్టవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరేన్‌ను ఏ కోర్టు దోషిగా నిర్ధారించకపోయినా ఆయనను జైలులో ఎందుకు ఉంచారని మోడీ ప్రభుత్వాన్ని నిలదీశారు. దర్యాప్తు జరుగుతున్న సమయంలో సొరెన్‌ను నిర్బంధించారని అన్నారు. ఇది మోడీ గూండాగిరీ కాదా అని ప్రశ్నించారు. జార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్‌లో సోమవారం లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన ర్యాలీని ఉద్దేశించి కేజ్రీవాల్ మాట్లాడారు. జార్ఖండ్‌లోని మొత్తం 14 స్థానాలనూ విపక్ష ఇండియా కూటమి గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక జంషెడ్‌పూర్‌లో సభ ముగిసిన అనంతరం సభా స్థలిలో ఏర్పాటు చేసిన డ్రమ్స్‌ను కేజ్రీవాల్ మోగించారు.



ముందడుగు
బుధవారం, 22-5-2024, హైదరాబాద్

# ఇద్దరి ప్రాణాలు తీసిన వారికి 15 గంటల్లో బెయిలా

## మద్యం మత్తులో డ్రైవింగ్ చేసిన మైనర్ బాలుడు ▪ బైక్ ఢీ కొట్టి ప్రాణాలు తీసిన లగ్జరీ కారు



**ముందడుగు మహారాష్ట్ర:**

రెండు రోజుల క్రితం మహారాష్ట్రలోని పుణెలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మధ్యప్రదేశ్‌కు చెందిన అనీశ్, అశ్విని మృతి చెందారు. వారి మృతదేహాలను చూసి, కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఇది ప్రమాదం కాదని హత్య అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ దుర్ఘటన జరిగిన 15 గంటల్లోనే నిందితుడికి బెయిల్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు

.

పుణెలో ఆదివారం తెల్లవారుజామున ఓ బైక్‌ను లగ్జరీ కారు ఢీకొనడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు టెకీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారు డ్రైవ్ చేసిన నిందితుడు ఓ మైనర్ అని గుర్తించిన పోలీసులు.. అతడిని కోర్టు ముందు హాజరుపర్చారు. ఆ బాలుడికి జువైనల్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. 300 పదాల్లో ప్రమాదంపై వ్యాసం రాయాలని, 15 రోజుల పాటు ట్రాఫిక్ పోలీసులతో పనిచేయాలంటూ విధించిన బెయిల్ షరతులు తీవ్ర చర్చనీయాంశం అయ్యాయి. నిందితుడిని మేజర్‌గా పరిగణించాలన్న అభ్యర్థనను కోర్టు తిరస్కరించడంతో.. పోలీసులు సెషన్ కోర్టును ఆశ్రయించనున్నట్లు చెప్పారు.

మహారాష్ట్రలో ఔరంగాబాద్‌లో మైనర్ తండ్రిని పుణె పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే వయసు నిబంధనను మరిచి నిందితుడికి ఆల్కహాల్ సరఫరా చేసిన రెండు బార్స్ యజమానుల్ని కూడా అరెస్టు చేశారు. 12వ తరగతి ఫలితాలు వచ్చిన తర్వాత వేడుక చేసుకోవడానికి తన స్నేహితులతో కలిసి బార్‌కు వెళ్లాడు. అక్కడ మద్యం సేవించి, తిరిగి వస్తుండగా.. ఈ ప్రమాదం జరిగింది. ఆ కారుకు ఇంతవరకు రిజిస్ట్రేషన్ లేదని తెలిసింది.

# అధికారంలోకి వచ్చేది మా కూటమినే

మొదటిపేజీ తరువాయి

2024లో తాము ప్రతి రాష్ట్రంలో బాగా మెరుగుపడినట్లు ఖర్గే తెలిపారు. భాజపాను ప్రభుత్వం ఏర్పాటు చేయకుండా అడ్డుకొంటామన్న విశ్వాసం ఉందన్నారు. ప్రభుత్వంతో పోరాడేందుకు ప్రజలే స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారని.. తాము వారికి సాయం చేస్తున్నామని పేర్కొన్నారు.

బిహార్‌లో కాంగ్రెస్‌ఆర్జేడీ కలిసి భాజపా భావజాలంపై పోరాడుతున్నాయని వెల్లడించారు. దళిత, వెనుకబడిన వర్గాలు బలంగా తమ కూటమికి మద్దతు పలుకతున్నాయన్నారు. ఇక యూపీలో 2019లో ఎస్పీ, కాంగ్రెస్ వేర్వేరుగా పోటీచేయడంతో నాడు బలహీనపడినట్లు అంచనావేశారు. ఈ సారి ఇరు పార్టీల నేతలు కలిసి ప్రచారం చేయడం కూడా కూటమికి కలిసొచ్చే అంశమన్నారు. రాజస్థాన్, మధ్య ప్రదేశ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో పార్టీ గతం కంటే ఎక్కువ సీట్లను సాధిస్తోందన్నారు. మహారాష్ట్రలో ఎంఏవీ అలయన్స్ మంచి సంఖ్యలో స్థానాలను సాధిస్తుందన్నారు.

# కేదార్‌నాథ్ ఆలయానికి పోటెత్తిన భక్తులు

## పది రోజుల్లోనే 2.81లక్షల మంది భక్తులు దర్శనం

మొదటిపేజీ తరువాయి


భక్తులు బాబా కేదార్‌నాథ్ దర్శనం కోసం వచ్చారు.

20202021 సంవత్సరంలో కరోనా కాలంలో చివరి నెలల్లో యాత్ర కొత్త విజయాలు సాధించింది. కాగా, 2022లో 15.63 లక్షలు, 2023లో 19 లక్షలకుపైగా దర్శించుకున్నారు. ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ధామ్‌లో సౌకర్యాల కల్పనతో యాత్ర కొనసాగుతున్నది. కేదార్‌నాథ్ ధామ్‌లో గత తొమ్మిది సంవత్సరాలుగా పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 2017 సంవత్సరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధామ్‌కు చేరుకుని, పునర్నిర్మాణ పనులను తన కలల ప్రాజెక్ట్ లో చేర్చారు.

మూడు దశల్లో పనులు పూర్తి చేసేందుకు ఐదు భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ధామ్‌లో మొదటి దశ పనులు పూర్తయ్యాయి. ఇందులో ఆలయ సముదాయం, ఆలయ రహదారి విస్తరణతో పాటు ఆదిగురు శంకరాచార్యుల సమాధి స్థలాన్ని సైతం పునర్నిర్మించారు. ప్రస్తుతం రెండో దశ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ప్రధాని మోదీ స్వయంగా పలుమార్లు పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించారు. 2017 నుంచి 2022 వరకు 6 సార్లు కేదార్‌నాథ్‌లో పర్యటించారు.

# మూడు సెకన్లలోనే కాటేసిన మృత్యువు

## టూవీలర్‌పై కూలిన భారీ వృక్షం.. స్పాట్‌లో మృతి



**ముందడుగు హైదరాబాద్:**


మనిషి మరణం ఎప్పుడు, ఏలా వస్తుందో తెలియదు. కన్నుమూసి తెరిచేలోపే మనిషి మాయమైపోతున్నాడు. అలాంటిది కేవలం మూడు సెకన్లలోనే మనిషిని మృత్యువు కాటేసింది. సికింద్రాబాద్ బొల్లారంలోని కంటోన్మెంట్ ఆసుపత్రిలో ఉన్నట్టుండి ఓ భారీ చెట్టు కూలిపోయింది. అదే సమయంలో చికిత్స కోసం ఆసుపత్రి లోపలికి టూవీలర్‌పై వస్తున్న భార్యాభర్తలపై అది పడిపోయింది. స్పాట్‌లో భర్త ప్రాణాలు కోల్పోగా.. భార్యకు తీవ్ర గాయాలయ్యాయి.

బైక్ నడుపుతున్న రవీందర్ చెట్టు కూలిపోతుందన్న విషయాన్ని గమనించలేదు. ఏమాత్రం చెట్టు ఒరిగిపోతున్నట్టు చూసినా ఈ ప్రమాదం నుంచి తప్పించుకునేవారేమో..! మూడే మూడు సెకన్ల గ్యాప్‌లో అంతా జరిగిపోయింది. ఆ కుటుంబం టూవీలర్‌పై ఆస్పత్రి లోపలికి రావడం.. అదే సమయంలో చెట్టు కూలిపోవడం.. అంతా క్షణాల్లో జరిగిపోయింది. ఈ విషాదం సీసీ కెమెరాలో రికార్డు అయ్యింది. చెట్టుకూలిన ఘటనలో రవీందర్ స్పాట్‌లోనే చనిపోయారు. ఆయన భార్య సరళ పరిస్థితి విషమంగా ఉండడంతో అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. సరళాదేవి ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నారు. భార్యాభర్తలకు జరిగిన ఈ ప్రమాదంతో తీవ్ర విషాదం నెలకొంది.

# భార్య అందం.. భర్తకు అనుమానంగా మారింది

## అనుమానం ఎక్కువై భార్య ప్రాణాలు తీసిన భర్త

**ముందడుగు క్రైం:**



భార్య అందంగా ఉండడమే ఆమె పాలిట శాపమైంది. ఇష్టపడి పెళ్లి చేసుకున్న భర్తే భార్యపై అనుమానం పెంచుకుని.. ఆమెను కడతేర్చాడు. ఈ దారుణమైన ఘటన హైదరాబాద్ ఉప్పల్‌లోని బ్యాంక్ కాలనీలో జరిగింది. జనగామ జిల్లాకు చెందిన రమేశ్, కమల(29) దంపతులు.. కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కి వచ్చారు. ఉప్పల్‌లోని బ్యాంక్ కాలనీలో నివాసముంటున్నారు. వారి దాంపత్య జీవితం అన్యోన్యంగా సాగింది. హాయిగా సాగిపోతున్న వీళ్ల దాంపత్యంలోకి అనుమానం అనే పెనుభూతం ఎంటరైంది. ఇక అప్పటి నుంచి వాళ్ల జీవితం మొత్తం రివర్స్ అయ్యింది. భార్య అందంగా ఉండటం.. ఉద్యోగరిత్యా రమేశ్ ఆఫీసులో ఎక్కువ సమయం ఉండాల్సి రావటంతో.. తన భార్య వేరే వాళ్లతో వివాహేతర సంబంధం పెట్టుకుందోమోనన్న అనుమానం పెంచుకున్నాడు. అది కాస్త రోజు రోజుకు పెరిగిపోయి.. తరచూ భార్యతో గొడవపడేవాడని స్థానికులు చెప్తున్నారు.

సోమవారం రోజు కూడా ఇద్దరి మధ్య ఇదే విషయంలో గొడవ జరిగింది. దీంతో.. తీవ్ర ఆగ్రహానికి లోనైన రమేష్ అర్ధరాత్రి సమయంలో కమలను గొంతు నులిమి చంపేశాడు. అనంతరం.. పోలీస్ స్టేషన్‌కి వెళ్లి లొంగిపోయాడు. వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కమల మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళల కంటే పురుషుల్లోనే షుగర్ ఎక్కువ

## సిడ్నీ యూనివర్సిటీ పరిశోధనలో వెల్లడి

**ముందడుగు జాతీయం:**




షుగర్ సమస్యతో బాధ పడుతున్న మహిళలతో పోలిస్తే పురుషులు ఇతర అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఎక్కువని సిడ్నీ యూనివర్సిటీ పరిశోధనలో తేలింది. 45 ఏండ్లు పైబడిన 25,713 మందిని పదేండ్ల పాటు పరిశీలించామని వారు తెలిపారు. వీరంతా టైప్ 1 లేదా టైప్ 2 డయాబెటిస్‌తో బాధ పడుతున్నవారేనని చెప్పారు. వీరిలో 44 శాతం మంది పురుష రోగుల్లో గుండె సంబంధిత సమస్యలున్నాయని, మహిళా రోగుల్లో ఇది 31 శాతంగా ఉందని చెప్పారు. కిడ్నీలు, కాళ్ల సంబంధిత అనారోగ్య సమస్యలు కలిగినవారు పురుష డయాబెటిక్ రోగులు 55 శాతం ఉండగా, మహిళా రోగుల్లో 47 శాతం ఉన్నారు. పురుష రోగులకు 14 శాతం ఎక్కువగా కంటి చూపు సమస్యలు వచ్చే అవకాశముందని పరిశోధకులు పేర్కొన్నారు.

ముందడుగు
బుధవారం, 22-5-2024, హైదరాబాద్

# రైతు అప్పు కట్టలేదని భార్యపిల్లలను తీసుకెళ్లాడు

**ముందడుగు కర్ణాటక:**

వ్యవసాయం కోసం ఒక రైతు ఓ మహిళ వద్ద అప్పు చేశాడు. అయితే తీవ్ర కరువు వల్ల పంట చేతికి రాకపోగా చేసిన అప్పు కొండలా పెరిగింది. దీంతో అప్పుఇచ్చిన మహిళ రైతు ఇంటికి వచ్చి గొడవ చేసి అతని భార్య, పిల్లలను తీసుకెళ్లి గృహనిర్భంధంలో ఉంచింది. గృహనిర్బంధంలో ఉంచిన భార్య, కొడుకులకు గుక్కెడు నీళ్లు కూడా ఇవ్వకుండా నరకం చూపించింది. దీంతో వారిని విడిపించలేక, అప్పుకట్టలేక మనస్తాపం చెందిన రైతు విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కర్నాటక జిల్లాలోని హుక్కేరి తాలూకా ఇస్లాంపుర గ్రామంలో ఈ ఘోరం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే..

## గుక్కెడు నీళ్లు కూడా ఇవ్వకుండా గృహ నిర్బంధం



కర్నాటక జిల్లాలోని హుక్కేరి తాలూకా ఇస్లాంపుర గ్రామానికి చెందిన సిద్దవ బయ్యానవర అనే మహిళ వద్ద రాజు ఖోటాగి అనే రైతు ఐదు నెలల క్రితం రూ. లక్షన్నర అప్పు తీసుకున్నాడు. తీసుకున్న అప్పుకు గానూ నెలకు శాతం 10% మేర వడ్డీ కూడా వసూలు చేస్తూ వచ్చింది. రెండు రోజుల క్రితం సిద్ధవ్వ హఠాత్తుగా రాజును ఇంటికి పిలిపించి అప్పు తిరిగి ఇవ్వాలని హెచ్చరించింది. దీంతో అప్పు చెల్లించేందుకు తనకు రెండ్రోజులు గడువు కావాలని కోరిన రాజు.. ఆ అప్పు సకాలంలో చెల్లించలేకపోయాడు. దీంతో అప్పుగా తీసుకున్న సొమ్ము చెల్లించేంత వరకు అతని కొడుకును తన ఇంట్లోనే వదిలిపెట్టాలని మహిళ కోరింది. దీంతో అప్పుగా తీసుకున్న సొమ్ము చెల్లించేంత వరకు అతని కొడుకును తన ఇంట్లోనే వదిలిపెట్టాలని మహిళ కోరింది. దీంతో గత్యంతరంలేక ఆమె చెప్పిన విధంగా రాజు తన కుమారుడు బసవరాజ్‌ను ఆమె ఇంటి వద్ద వదిలి వెళ్లాడు. మరుసటి రోజు కుమారుడిని చేసేందుకు వెళ్లిన రాజు భార్య దుర్గవ్‌ను కూడా సదరు మహిళ బలవంతంగా తన ఇంట్లో ఉంచింది. దీంతో మనస్తాపానికి గురైన రాజు విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.



# ఏసీపీ నివాసంలో బయటపడుతున్న నోట్ల కట్టలు

- పలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం
- ఎనిమిది చోట్ల ఏసీబీ అధికారులు సోదాలు

**ముందడుగు హైదరాబాద్:**

సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావు ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై అతని ఇళ్లలో అనిశా అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. 12 గంటలుగా ఎనిమిది చోట్ల ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. అశోక్‌నగర్‌లో ఉన్న ఆయన నివాసం, అదే అపార్ట్‌మెంట్లో ఉన్న మరో రెండు ఇళ్లు, సీసీఎస్ కార్యాలయం, నగరంలోని మరో ఇద్దరు స్నేహితుల ఇళ్లు, ఆంధ్రప్రదేశ్‌లో రెండు చోట్ల సోదాలు కొనసాగుతున్నాయి.

సోదాల్లో ఇప్పటి వరకు అధికారులు పలు కీలక డాక్యుమెంట్లతో పాటు రూ.40లక్షల నగదు, బంగారం, వెండి ఆభరణాలు, స్థిర, చరాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంపట్నం ఏసీపీగా పనిచేసిన సమయంలో అక్రమార్జనతో భారీగా ఆస్తులు కూడబెట్టారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. మరో వైపు ప్రస్తుతం పనిచేస్తున్న సీసీఎస్‌లో పలు కేసుల్లో ముడుపులు తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధితులకు న్యాయం చేయకుండా నిందితులకు మద్దతు పలుకుతున్నారని పలువురు సోదాలు జరుగుతున్న అతని నివాసం వద్దకు వచ్చి అధికారులకు మొరపెట్టుకున్నారు. సోదాలు ముగిసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుధీంద్ర తెలిపారు.



# అవినీతికి పాల్పడిన సిబిఐ అధికారులు

**ముందడుగు మధ్యప్రదేశ్:**

మధ్యప్రదేశ్‌లో చోటుచేసుకున్న నర్సింగ్ కాలేజీ స్కామ్ వ్యవహారంలో తనిఖీలకు వెళ్లిన సిబిఐ అధికారులే లంచాలు తీసుకున్నారు. అనుకూలమైన నివేదిక ఇచ్చేందుకు ఒక్కో కాలేజీ నుంచి భారీ స్థాయిలో నగదు వసూలు చేశారు. ఈ వ్యవహారం వెలుగు చూడడంతో రంగంలోకి దిగిన పోలీసులు.. పలువురు సీబీఐ అధికారులతో పాటు 22 మంది బయటి వ్యక్తులపైనా కేసు నమోదు చేశారు. వీరిలో పలువురిని అరెస్టు చేసినట్లు సీబీఐ వెల్లడించింది.

- కాలేజీలకు అనుకూల నివేదికల్లో మామూళ్లు
- రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వసూలు




మధ్యప్రదేశ్‌లో ఇటీవల నర్సింగ్ కాలేజీ కుంభకోణం వెలుగుచూసింది. దీనిపై అక్కడి హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మరికొన్ని కాలేజీలను తనిఖీ చేయాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు సీబీఐ పలు బృందాలను ఏర్పాటుచేసింది. వీరిలో దర్యాప్తు సంస్థ సిబ్బందితోపాటు ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్, పట్వారీలు, ఇతర సిబ్బంది ఉన్నారు. అయితే, తనిఖీల సమయంలో ఈ బృందాలు భారీ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నాయనే ఆరోపణలు వచ్చాయి.

కాలేజీలకు అనుకూల నివేదికలు ఇచ్చేందుకు గాను రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు లంచాల రూపంలో స్వీకరిస్తున్నట్లు తెలిసింది. వాటిని సీబీఐ అధికారులు పంచుకున్నారు. వీటికి అదనంగా దర్యాప్తు బృందానికి కేటాయించిన ఒక్కో నర్సింగ్ అధికారికి రూ.50వేల వరకు, పట్వారీలకు రూ.20వేల వరకు తీసుకున్నారు. ఈ విషయం బయటకు పొక్కింది.దీంతోరంగంలోకి దిగిన సీబీఐ ప్రాథమిక సమాచారం సేకరించింది.

పరిశీలన చేసిన సీబీఐ.. మెరుపు దాడులు జరిపి పలువురిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. సీబీఐ డిప్యూటీ ఎస్పీతోపాటు మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, మరో 22 మందిపై సీబీఐ కేసు నమోదు చేసింది. వీరితో పాటు ఎనిమిది నర్సింగ్ కాలేజీల డైరెక్టర్లు, ఛైర్‌పర్సన్లు, కాలేజీల సిబ్బంది, మధ్యవర్తులపైనా ఎఫ్ఐఆర్ నమోదైంది. అవినీతికి పాల్పడితే ఎవర్నీ వదిలిపెట్టేది లేదనే విషయం తాజా కేసుతో రుజువవుతోందని సీబీఐ అధికార ప్రతినిధి ఓ ప్రకటనలో వెల్లడించారు.

ముందడుగు
బుధవారం, 22-5-2024, హైదరాబాద్

# ట్రాన్స్‌ఫార్మేటివ్ హెల్త్ కేర్ ఇనిషియేటివ్ ఆవిష్కరణ

### యూరోపియన్ వెల్నెస్ బయోమెడికల్ గ్రూప్ భారత్



**ముందడుగు హైదరాబాద్:**

పునరుత్పత్తి ఔషధం మరియు సంపూర్ణ ఆరోగ్యానికి మార్గదర్శక విధానానికి ప్రసిద్ధి చెందిన యూరోపియన్ వెల్‌నెస్ అధునాతన ఆరోగ్య సంరక్షణ ఎంపికల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి భారతదేశానికి అత్యాధునిక చికిత్సలు మరియు వెల్‌నెస్ పరిష్కారాలను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తోంది. ఐఐఐటి హైదరాబాద్‌లో క్యాంపస్లో యూరోపియన్ వెల్నెస్ బయోమెడికల్ గ్రూప్ ఐఐఐటి స్టూడెంట్స్ తో ఇంటరాక్షన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త & రచయిత మూల కణాలు, ఇమ్యునాలజీ & రీజెనరేటివ్ మెడిసిన్ & వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ డాక్టర్ మైక్ చాన్, EWBG భారత్ సిఈఓ మరియు డైరెక్టర్ ఆఫ్ సైంటిఫిక్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవితేజ్ అల్లం, EWBG సీనియర్ మెడికల్ అడ్వైజర్ ప్రొఫెసర్ ఓష్లో నిష్కుమై, , జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ బోలిశెట్టి సత్యనారాయణ మరియు సినీ నిర్మాత ఎమ్ రత్నం పాల్గొన్నారు.

విద్యార్థులతో పరస్పర చర్య వ్యవస్థాపకత, ఆవిష్కరణ మరియు పరిశోధన మరియు అభివృద్ధిపై దృష్టి సారించారు. విద్యార్థుల ఆసక్తికరమైన ప్రశ్నలకు ప్రముఖులు సమాధానమిచ్చారు. డాక్టర్ మైక్ చాన్ యూరోపియన్ వెల్నెస్ పరిశోధన నుండి ఉద్భవించిన అత్యంత అద్భుతమైన ఆవిష్కరణలలో ఒకదానిపై అద్భుతంగా వివరించారు. యూరోపియన్ వెల్నెస్ భారత్ సిఈఓ ప్రొఫెసర్ డాక్టర్ రవితేజ్ అల్లం ఈ ఆవిష్కరణ గురించి మాట్లాడుతూ "మా వినూత్నమైన వెల్‌నెస్ సొల్యూషన్‌లను భారతదేశానికి తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాం అన్నారు.

# ఐఐటీ చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్

- అన్ని అర్హతలు ఉన్న వారికి ఆర్థిక భరోసా
- ఐఐటీ కాన్పూర్ అందిస్తున్న స్కాలర్‌షిప్స్, బెనిఫిట్స్



**ముందడుగు ప్రత్యేకం:**

ఐఐటీల్లో చదవాలని చాలా మంది విద్యార్థులు కలలుగంటారు. సీటు వచ్చిన వారికి ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉంటాయి. ఐఐటీల్లో చేరాలంటే కఠినమైన జేఈఈ, గేట్ పరీక్షలు రాయాలి. వీటిలో టాప్ స్కోర్ సాధించిన వారికే ప్రధాన సంస్థల్లో అడ్మిషన్ వస్తుంది. అయితే, ఐఐటీల్లో చదువుకోవడం కాస్త ఖర్చుతో కూడుకున్న పని. ఫీజులు కాస్త ఎక్కువగా ఉంటాయి. దీంతో అన్ని అర్హతలు ఉండి కూడా ఆర్థికంగా వెనుకబడిన వారికి నిరాశే మిగులుతోంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఐఐటీ కాన్పూర్ వివిధ స్కాలర్‌షిప్‌లను అందిస్తోంది.

### మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్‌షిప్

ఎస్సీ, ఎస్టీ కేటగిరీ విద్యార్థుల కోసం ఐఐటీ కాన్పూర్ మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్‌షిప్ అందిస్తోంది. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.4.50 లక్షలు లోపు ఉన్న విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌నకు అర్హులు. దీనికి సెలక్ట్ అయిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. దీంతో పాటు ప్రతి నెల రూ.1,000 విద్యార్థుల ఖాతాల్లో జమవుతుంది.

### ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్

జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్లో 10 వేల లోపు ర్యాంకు పొందిన విద్యార్థులు ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్ పొందేందుకు అర్హులు. ఈ స్కీమ్‌కి ఎంపికైతే విద్యార్థులకు ఏటా రూ.30 వేల స్టైఫండ్ అందుతుంది. దీంతో పాటు ప్రతి సెమిస్టర్‌కు రీసెర్చ్ కోసం రూ.20 వేలు ఇస్తారు.

### ఫ్రీ బేసిక్ మెస్ స్కాలర్‌షిప్

ఈ స్కాలర్‌షిప్ స్కీమ్ కింద విద్యార్థులకు బేసిక్ మెస్ బిల్లుపై మినహాయింపు లభిస్తుంది. రూ.4.5 లక్షల లోపు కుటుంబ వార్షిక ఆదాయం ఉన్న ఎస్సీ, ఎస్టీ కేటగిరీ విద్యార్థులు దీనికి అర్హులు. ఎంపికైన వారికి ప్రతి సంవత్సరం అయ్యే ఫుడ్, అకామడేషన్ ఖర్చులను ఈ స్కాలర్‌షిప్ భరిస్తుంది.

### స్పోర్ట్స్ స్కాలర్‌షిప్

స్పోర్ట్స్ లో చురుగ్గా ఉండే విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్ వర్తిస్తుంది. ఐఐటీలో స్పోర్ట్స్ యాక్టివిటీస్‌ని లీడ్ చేసే వారు అప్లై చేసుకోవచ్చు. ఎంపికైన విద్యార్థులకు ప్రతి నెల రూ.1000 స్టైఫండ్ అందుతుంది. సంవత్సరం పాటు ప్రతి నెల ఈ మొత్తం స్టూడెంట్ ఖాతాలో జమవుతుంది.

### డోనార్ స్కాలర్‌షిప్

ఆర్థికంగా వెనుకబడిన మెరిట్ విద్యార్థుల కోసం ఐఐటీ కాన్పూర్ డోనార్ స్కాలర్‌షిప్ అందిస్తోంది. వివిధ విభాగాల్లో సంతృప్తికరమైన ప్రదర్శన ఉన్న విద్యార్థులు దీనికి సెలెక్ట్ అవుతారు.

**ప్రత్యేక కమిటీ**

**ఈ స్కాలర్‌షిప్స్ కోసం ఐఐటీ కాన్పూర్ ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించింది. ఐఐటీలోని సెనేట్ స్కాలర్‌షిప్స్ అండ్ ప్రైజెస్ కమిటీ.. విద్యార్తుల స్కాలర్‌షిప్ ప్రాసెస్ నిర్వహిస్తోంది. ఐఐటీ కాన్పూర్ అందించే స్కాలర్‌షిప్‌లు, అవార్డులు, ప్రైజులకు అర్హత ఉన్న విద్యార్థులను ఈ కమిటీ ఎంపిక చేస్తుంది. స్టైఫండ్ కోసం ఏయే విద్యార్థులు అర్హులు, అప్లై చేసుకునే విధానం, ఎంపిక ప్రక్రియ, తదితర వివరాలు తెలుసుకోవడానికి సంస్థ వెబ్‌సైట్ iitk.ac.in చెక్ చేయవచ్చు.**

# మరోసారి మోసపోవద్దు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రైతు భరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి, ఫించన్లు, 2 లక్షల ఉద్యోగాలు అంటూ ఇన్ని హామీలిచ్చి మోసం చేసిన వాళ్లకు బుద్ధి చెప్పకపోతే మనదే తప్పు అవుతదని కేటీఆర్ ప్రజల్ని హెచ్చరించారు. వరంగల్‌నల్గొండఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగార్జున సాగర్ లో జరిగిన పార్టీ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మట్లాడారు. డిసెంబర్ 9 నాడే రుణమాఫీ అని రేవంత్ రెడ్డి అన్నాడు. ఇప్పుడు మాత్రం ఊసరవెల్లి లాగా తేదీలు మారుస్తున్నాడని మండిపడ్డారు. ఒక్కసారి మోసపోతే మోసం చేసిన వాడిది తప్పు. కానీ రెండో సారి మోసపోతే మాత్రం మోస పోయిన వాళ్లదే తప్పు అవుతదని.. అరచేతిలో వైకుంఠం చూపి ఆరు గ్యారంటీలు అని అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. సిగ్గులేకుండా ఆరు గ్యారంటీల్లో ఐదు అమలు చేశామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడని.. పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని సొంత ఇళ్లు కట్టుకుంటే ఎంతో శ్రద్ధగా చేస్తామో అలాగే అభివృద్ధి చేశామన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా మారిందని.. తెలంగాణ ఆచరిస్తుంది. దేశం అనుసరిస్తుంది అన్నట్లుగా అభివృద్ధి చేశామన్నారు.

ఓ వైపు అభివృద్ధిని, మరోవైపు సంక్షేమ రంగాన్ని పరుగులు పెట్టించామన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు పదేళ్ల పాటు కృష్ణానది ప్రాజెక్ట్ లను కృష్ణా రివర్ మేనేజ్ బోర్డుకు అప్పగించాలని ఒత్తిడి తెచ్చిన వారికి అప్పగించలేదన గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చిన నెల రోజుల్లోనే దొంగచాటుగా సంతకం పెట్టి కేఆర్ఎంబీ కి మన జుట్టును అప్పగించిండని మండిపడ్డారు. నల్గొండ జిల్లాలో 30 వేల ఎకరాల పంట ఎండిపోతుంటే...ఒక్క తడి ఇవ్వకుండా కిందికి నాలుగున్నర టీఎంసీల నీళ్లు ఎట్ల పోయినయని కేటీఆర్ పశ్నించారు. ప్రశ్నించే గొంతు అని చెప్పుకునే మల్లన్న, పుల్లన్న దీనిపై ఒక్కసారైనా అడిగిండా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల పరిస్థితి సిట్ అంటే సిట్టు, ఉస్కో అంటే ఉస్కో, డిస్కో అంటే డిస్కో. ..మీ జైవీర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ఈ మల్లన్న మాట్లాడగలుగుతారా అని ప్రశ్నించారు.